


# మెలకువ

*యేసయ్య ప్రభావముగల నామమునకు మహిమ కలుగును గాక!*

**మూలవాక్యం:-**

Mark(మార్కు సువార్త) 14:38 - మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగానుండి ప్రార్థన చేయుడి; ఆత్మ సిద్ధమే గాని శరీరము బలహీనమని పేతురుతో చెప్పి

ప్రొఫెసర్లు మతిమరపుకు ప్రతీక. ఒక ప్రొఫెసర్ గారికి ఒక అలవాటు ఉండేదంట. ఏంటంటే ఏ పని చేయాలనుకున్నా ఒక చేతి వ్రేలికి దారం కట్టుకుంటాడంట. ఒక రోజు ప్రొద్దున ఒక పని ఆ రోజు సాయంత్రం చేయాలని అనుకొని చూపుడు వ్రేలికి దారం కట్టుకున్నాడంట. సాయంత్రం ఇంటికి వచ్చేసరికి ఎందుకు ఆ దారం కట్టుకున్నాడో మరచిపోయాడంట.

భార్యను అడిగాడంట. ఏమే! ఈ దారం ఎందుకు కట్టుకున్నాను అని. మీరు నాకు చెప్పలేదు కదండీ అందట ఆయన భార్య . ok ok నేను నీకు చెప్పలేదు అని ఆలోచించడం మొదలు పెట్టాడంట.ఆ రాత్రంతా టీ లు, కాఫీలు, సిగరెట్లు ఎడతెరిపి లేకుండా త్రాగుతూ జ్ఞాపకం చేసుకుంటూ గడిపాడంట.

తెల్లవారుజామున 5:30 గంటలకి దారం ఎందుకు కట్టుకున్నాడో గుర్తుకు వచ్చిందంట. అది ఏంటంటే ఆ రోజు త్వరగా భోంచేసి 8 గంటలకంతా నిద్రపోవాలని. అయితే అది మరిచి రాత్రంతా మేలుకునే గడిపాడు.

ఎప్పుడు నిద్రపోవాలో, ఎప్పుడు మేలుకొని ఉండాలో వాక్యం మనకు స్పష్టంగా బోధిస్తుంది. మెలకువ అంటే నిద్ర మేలుకొని వుండటం ఒక అర్థం అయితే, ఇంకా చాలా అర్థాలు వున్నాయి. రాబోయే సమస్యను, ఆపదను, విపత్తును, ముందుగానే గుర్తించడం. దానిని ఎదుర్కోవడానికి సిద్దపడటం. వాటిలో చిక్కుకోకుండా తప్పించుకోవడం. Ex: తుపానుని ముందుగానే గుర్తించి ఎక్కువ ఆస్తి నష్టం, ప్రాణనష్టం కలుగకుండా జాగ్రత్త పడటం. ఆహార వస్తువులు ముందుగానే సిద్ధపరచు కోవడం.

**యేసయ్య త్వరగా రానైయున్నాడు. ఆయనను కలిసికోవడానికి, ఎదుర్కోవడానికి సిద్ధపడటమే క్రైస్తవునికి నిజమైన మెలకువ కలిగి వుండటం. మెలకువను గురించి వాక్యం మనకు ఏమి బోధిస్తుందో ధ్యానం చేద్దాం :**

## 1. దేని కొరకు మెలకువగా ఉండాలి?

- ***ప్రార్థన చేయుటకు మెలకువగా ఉండాలి :***

  Mark(మార్కు సువార్త) 13:33 - జాగ్రత్తపడుడి; మెలకువగానుండి ప్రార్థనచేయుడి;ఆ కాలమెప్పుడు వచ్చునో మీకు తెలియదు.




- **పరిశుద్ధుల కొరకు విజ్ఞాపన చేయుటకు మెలకువగా ఉండుడి:**

  Ephesians(ఎఫెసీయులకు) 6:18 - ఆత్మవలన ప్రతి సమయమునందును ప్రతి విధమైన ప్రార్థనను విజ్ఞాపనను చేయుచు, ఆ విషయమై **సమస్త పరిశుద్ధుల నిమిత్తమును పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపన చేయుచు మెలకువగా ఉండుడి.**

- **కృతజ్ఞత కలిగి యుండుటయందు *మెలకువగా ఉండాలి* :**

  colossians (కొలొస్సి) 4:2 - ప్రార్థనయందు నిలుకడగా ఉండి **కృతజ్ఞతగలవారై దానియందు మెలకువగా ఉండుడి.**

- **శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా ఉండాలి :**

  Mark(మార్కు సువార్త) 14:38 - మీరు **శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగానుండి ప్రార్థన చేయుడి;** ఆత్మ సిద్ధమే గాని శరీరము బలహీనమని పేతురుతో చెప్పి

- **వస్త్రము కాపాడు కొనుటకు మెలకువగా ఉండాలి :**

  Revelation(ప్రకటన గ్రంథము) 16:16 - ఇదిగో నేను దొంగవలె వచ్చుచున్నాను; తాను దిగంబరుడుగా సంచరించుచున్నందున జనులు తన దిసమొలను చూతురేమో అని **మెలకువగా ఉండి తన వస్త్రము కాపాడు కొనువాడు ధన్యుడు.**

## 2. మెలకువగా ఎలా ఉండాలి?

- **ఇతరులవలె నిద్రపోక మెలకువగా ఉండాలి :**

  1 Thessalonians (మొదటి థెస్సలొనీకయులకు,) 5:6 - కావున ఇతరులవలె **నిద్రపోక మెలకువగా ఉండి మత్తులముకాక యుందము.**

- **స్వస్థబుద్ధిగలవారై మెలకువగా ఉండాలి:**

  1 Peter(మొదటి పేతురు) 4:7 - అయితే అన్నిటి అంతము సమీపమైయున్నది. కాగా **మీరు స్వస్థబుద్ధిగలవారై, ప్రార్థనలు చేయుటకు మెలకువగా ఉండుడి.**

- **నిబ్బరమైన బుద్ధి గలవారై మెలకువగా ఉండాలి:**

  1 Peter(మొదటి పేతురు) 5:8 - **నిబ్బరమైన బుద్ధి గలవారై మెలకువగా ఉండుడి;** మీ విరోధియైన అపవాది(సాతాను) గర్జించు సింహమువలె ఎవరిని మింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు.

## 3. ఎందుకు మెలకువగా ఉండాలి ?

- **ఏ దినమున మీ ప్రభువు వచ్చునో మీకు తెలియదు గనుక మెలకువగా నుండుడి:**

  Matthew(మత్తయి సువార్త) 24:42 - కావున **ఏ దినమున మీ ప్రభువు వచ్చునో మీకు తెలియదు గనుక మెలకువగా నుండుడి.**




Matthew(మత్తయి సువార్త) 25:13 - **ఆ దినమైనను గడియయైనను మీకు తెలియదు గనుక మెలకువగా ఉండుడి.**

### 4. ఎప్పటి వరకు మెలకువగా ఉండాలి ?

- **ప్రభువు వచ్చు వరకు మెలకువగా ఉండాలి:**

Luke(లూకా సువార్త) 12:37 - **ప్రభువు వచ్చి యే దాసులు మెలకువగా ఉండుట కనుగొనునో ఆ దాసులు ధన్యులు**; అతడు నడుము కట్టుకొని వారిని భోజన పంక్తిని కూర్చుండబెట్టి, తానే వచ్చి వారికి ఉపచారము చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

3 ½ సంవత్సరముల పాటు యేసుక్రీస్తు ప్రభువుల వారు తన శిష్యులకు ఏ లోటులేకుండా సమృద్ధిని దయచేశారు. వారి దగ్గర నుండి ఎప్పుడు ఏమి ఆశించలేదు. అడుగలేదు. కాని ఆయన మరణానికి సమీపమైన సమయంలో ఒక్క చిన్న కోరిక కోరితే అది ఏ శిష్యుడు తీర్చలేదు. ఎంత అన్యాయం. ఇంతకు ప్రభువు ఏమి అడిగారు? ఒక్క గడియయైనను నాతో కూడా మేల్కొని యుండలేరా? (మత్తయి26:40) అని అడిగారు.ఆయన వేదన పడుతూ, ప్రార్థిస్తూ ఆయన చెమట రక్తబిందువుల్లాగా నేలను పడుతుంటే తిరిగి వచ్చి చూస్తే శిష్యులు నిద్రలో జోగుతున్నారు. ఆయన చిన్ని కోరికను మన్నించలేని స్థితిలోనికి శిష్యులు వెళ్ళారు. పరిశుద్ధ గ్రంధం ఈ మత్తు గురించే జాగ్రత్త చెబుతుంది. మెలకువ కలిగి వుండటం నేర్చుకోవాలి. చివరకు ప్రభువే శిష్యులను ఇక మీరు వెళ్లి విశ్రమించండి అని చెప్పారు.

నీ జీవితంలో మత్తును గెలవడానికి మెలకువగా వుండటం నేర్చుకోవడానికి లెంట్ 40 రోజులు మంచి సమయం. రాత్రి ప్రతి జాములో మేలుకొని ప్రార్థించే అనుభవం మనకు అవసరం. ప్రభువు ఎప్పుడు వస్తారో మనకు తెలియదు. దొంగవలె వస్తాను అని ప్రభువు చెప్పారు.

సిద్ధపడువారు మెలకువ కలిగి, ప్రార్థనా జీవితం కలిగి ఆయనతో పాటు మేఘాలపైన వెళ్ళిపోతారు. ఇహలోకపు మత్తులో ఉన్నవారు మేల్కోలేక జోగి విడిచిపెట్టబడతారు. అది ఎంత భయంకరం. ఈ లెంట్ లో నిద్రపైన, ఆకలిపైన, ఆశలపైన, సంసార జీవితంపైన భోగేచ్ఛల పైన, యౌవనేచ్ఛల పైన, సమయాన్ని వ్యర్థంగా గడపటం పైన మనకు పట్టు అవసరం.

అలాంటి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికి దయచేయును గాక....ఆమెన్, ఆమెన్, ఆమెన్.